ప్రజాజ్యోతి
గురువారం 30ఏప్రిల్ 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

## నాణ్యమైన ధాన్యాన్ని
# వెంటనే లోడింగ్ చేయాలి

- ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి*
- వరి కొనుగోలు కేంద్రాల్లో హమాలీ కొరత లేకుండా చర్యలు*
- ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను 92 శాతానికి పూర్తి చేయాలి*
- వ్యవసాయ శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్*

2





## సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలి

- అనధికారిక వ్యక్తులకు ఫోన్ ద్వారా ఓటీపీలు ఇతర సమాచారం ఇవ్వవద్దు
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- హాజరైన ఎస్పీ మహేష్ బి గితే

**ఇల్లంతకుంట,ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా సైబర్ క్రైమ్ పై రజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్ తదితర శాఖల ఆద్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా షి టీమ్ నంబర్ 87126 56425, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, టెలీ మానస్ 14416 హెల్ప్ లైన్ పై వివరించారు.

2

## కల్వకుంట్ల కుటుంబంపై
# మంత్రి వ్యాఖ్యలు

**కొనుగోలు కేంద్రాల ప్రారంభించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మారం,ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి న్యూస్)::**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం ముందుగా ఆస్తి తగాదాలను పరిష్కరించుకున్న తర్వాతే ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ధర్మారం వ్యవసాయ మార్కెట్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.అనంతరం నంది మేడారం,చామన్‌పల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగిపోవాలని వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు.కల్వకుంట్ల కుటుంబం ముందుగా తమ ఆస్తి వివాదాలను పరిష్కరించుకుని తరువాతే ప్రభుత్వంపై మాట్లాడాలని సూచించారు. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం ఎందుకు దిగిపోవాలని ప్రశ్నించారు.కేసీఆర్ కుమార్తె కవిత పార్టీ నిర్వహణకు అవసరమైన డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో వెల్లడించాలని

2

## మొక్కజొన్న రైతులకు
# ప్రభుత్వ భరోసా

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**



- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయం చేయాలి
- జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్- 29 ప్రజా జ్యోతి;**

మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ భరోసా కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో మొక్కజొన్న పండించిన రైతులు తమ పంటను కనీస మద్దతు ధర (MSP)పై విక్రయించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

2

# ధాన్యం కొనుగోలు సెంటర్లను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

2

**పాత పద్ధతిలో కొనుగోలు చేయాలని ఆదేశాలు**



**రామడుగు, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**

రామడుగు మండలం గోపాల్ రావు పేట షానగర్ రామడుగు మండల కేంద్రాలలో వరి ధాన్యం కొలుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

## నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే లోడింగ్ చేయాలి

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ - 29 ప్రజా జ్యోతి;** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే లోడింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, వరి కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో సమన్వయం చేసుకుంటూ నాణ్యత ప్రమాణాలు పూర్తి చేసిన ధాన్యాన్ని వెంటనే లారీల్లో లోడ్ చేయాలని ఆదేశించారు.వాతావరణం లో మార్పుల కారణంగా వర్షపాతం అవకాశాలు ఉన్నందున ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా సహకరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రస్తుతం 80 శాతం పూర్తయిందని, దీన్ని తక్షణమే 92 శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## కల్వకుంట్ల కుటుంబంపై మంత్రి వ్యాఖ్యలు

**(మొదటి పేజీ తరువాయి)**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం మక్కజొన్న,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు.మక్కజొన్నకు క్వింటాలుకు రూ.2400 మద్దతు ధర చెల్లిస్తూ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేపడుతున్నామని పేర్కొన్నారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మద్దతు ధర పొందాలని పిలుపునిచ్చారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి బాధ్యత నుంచి తప్పుకుంటోందని ఆరోపించారు. గత ఖరీఫ్ సీజన్ లో సేకరించిన ధాన్యాన్ని ఎఫ్ సీఐ ద్వారా వెంటనే కొనుగోలు చేసి యాసంగి సీజన్ లో ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రబీ సీజన్ లో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.చామనపల్లి కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బోరుబావి తవ్వడం,విద్యుత్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో అంబేద్కర్ భవనం నిర్మాణంతో పాటు ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,డిసిసి ప్రధాన కార్యదర్శి గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, కార్యదర్శి కొత్త నర్సింహులు,ఏఎంసీ చైర్మన్ రూపుల నాయక్,తహసిల్దార్ డి.శ్రీనివాస్,ఎంపీడీవో,డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ అధికారులు, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ భరోసా

**(మొదటి పేజీ తరువాయి)**

పెద్దపల్లి, పోత్కపల్లి, రేగడిమద్దికుంట, ధర్మారం, జూలపల్లి తదితర ప్రాంతాల్లో మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడినట్లు తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ క్రాప్ బుకింగ్ వెబ్ సైట్ లో పంట నమోదు చేసుకున్న రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తమ మొక్కజొన్న పంటను విక్రయించవచ్చని తెలిపారు.మొక్కజొన్న పంటను కౌలుగా పండించిన రైతులు సంబంధిత ఏఈఓ (AEO) ను సంప్రదించి, గ్రామ పంచాయతీ సెక్రటరీ ద్వారా ధృవీకరించబడిన కౌలు ధృవీకరణ పత్రం, కౌలు ఒప్పంద పత్రం (అగ్రిమెంట్ బాండ్), ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను ఏఈఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అనంతరం సంబంధిత ఏఈఓలు కౌలు రైతులను ఆన్‌లైన్‌లో నిర్ధారిస్తారని తెలిపారు.తదుపరి, అదే పత్రాలను కొనుగోలు కేంద్రంలోని సెంటర్ ఇన్‌చార్జ్‌కు సమర్పించిన పక్షంలో మార్క్‌ఫెడ్ అనుమతి తీసుకుని కౌలు రైతులకు కూడా మొక్కజొన్న విక్రయానికి అవకాశం కల్పించబడుతుందని తెలిపారు.అందువల్ల, జిల్లాలోని మొక్కజొన్న రైతులందరూ ఈ సూచనలను పాటించి, కనీస మద్దతు ధర అయిన రూ. 2400 ప్రతి క్వింటాల్‌కు పొందుటకు తమ పంటను కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి)**



జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ మార్చి 6వ తేదీన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు.

**ఫోన్ నెంబర్ సేవ్ చేసుకోవాలి**

గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంక్, ఇతర సంస్థల నుంచి ఫోన్ చేస్తున్నామని, ఓటీపీ, ఇతర వివరాలు అడిగితే చెప్పవద్దని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఏపీకే ఫైల్స్ ఫోన్ కు పంపి హ్యాకింగ్ చేస్తారని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930, బాలల హెల్ప్ లైన్ 1098, 112, ఇతర సహాయం అందించే అన్ని హెల్ప్ లైన్ నంబర్లూ ప్రతి ఒక్కరూ తమ ఫోన్ లో సేవ్ చేసుకోవాలని సూచించారు. బాలికలు, కిశోర బాలికలు, యువతులు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే సంబంధిత హెల్ప్ లైన్ లో సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు ఆటలు ఆడాలని, కచ్చితంగా చదవాలని తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం చేయాలని, ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. డ్రాప్ ఔట్ కావద్దని స్పష్టం చేశారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్ల లోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు.కోడిగుడ్డు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పిల్లలు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, దానికి సంబంధించిన కార్డులో నమోదు చేస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు.శారీరక,

**సైబర్ క్రైమ్ కు గురైతే పోలీసులను సంప్రదించాలి**

జిల్లాలో ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురైతే వెంటనే 1930 లేదా సమీప పోలీసులను సంప్రదించాలని ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. ఎలాంటి గుర్తింపు లేని వారు ఫోన్ చేసి ఓటీ పీ, ఇతర వివరాలు చెప్పమంటే స్పందించవద్దని తెలిపారు. క్రెడిట్, డెబిట్ కార్డు యాక్టివేషన్, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ నుంచి చేస్తున్నామని ఫోన్లో అడిగే వారికి స్పందించవద్దని సూచించారు. మహిళలు, రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయవద్దని సూచించారు. కొందరు వ్యక్తులు మహిళలు, యువతుల ఫోటోలు మార్ఫింగ్ చేసి ఇబ్బందులకు గురి చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సోషల్ మీడియా అకౌంట్ ప్రైవేట్ అని పెట్టాలని, పబ్లిక్ అని పెట్టవద్దని తెలిపారు. ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వెళ్లడంతో నాంపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో బుధవారం ఉదయం ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ లేకుండా వెళ్లడంతో మృతి చెందాడని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు.సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, సురేష్, ఎంపీడీఓ శశికళ, సర్పంచ్ గన్నారం వసంత పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**ఇల్లందకుంట ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):**ఇల్లందకుంట మండలం పరిధిలోని బోగంపాడు సిరిసేడు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిరిసేడు సర్పంచ్ రేణుకుంట్ల శ్యామల కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పండించిన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకునే అవకాశం కల్పించడం ద్వారా వారికి న్యాయమైన ధర లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీ ఇంచార్జ్ అంజయ్య, కార్యదర్శి పరకాల శ్రీను, ఎంఏ ముస్తఫా, వంగ రామకృష్ణ పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినిలు



**ఇల్లందకుంట, ఏప్రిల్29 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ఇల్లందకుంట మండలం శ్రీరాముల పల్లి లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని నందిని 540 మార్కులతో మండల టాపర్ గా నిలిచిందని ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు. విద్యార్థినులు మోక్షత 538, శృతి 537 మార్కులు సాధించారు. 42 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరు కాగా, 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు.

## 10ఫలితాల్లో లోటస్ పాండ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**జమ్మికుంట, ఏప్రిల్ 29 ( ప్రజాజ్యోతి ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో జమ్మికుంటలోని లోటస్ పాండ్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తెలిపారు. పాఠశాలకు చెందిన పాలెపు చెరుష్మ 600 మార్కులకు గాను 571 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచిందని తెలిపారు. మొత్తం 17 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులవడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం కారణమని అన్నారు.పాఠశాలలో నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు పిన్నకిల్ ఫ్లస్ కరికులం అమలు చేస్తున్నామని, ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు స్టేట్ సిలబస్‌తో పాటు అదనంగా ఐఐటీ సిలబస్ బోధిస్తున్నామని వివరించారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్లను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ సందర్భంగా కొనుగోలు సెంటర్లో అధికారులు నిబంధనల పేరుతో మిల్లర్లు అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏకరువు పెట్టారు.. బుధవారం మధ్యాహ్నం గోపాలరావుపేట బస్టాండ్ లో కొనుగోలు నిర్లక్ష్యం పై ధర్నా చేపట్టిన నేపథ్యంలో అడిషనల్ కలెక్టర్ వెంటనే మండలంలోని మూడు గ్రామాలలో సెంటర్లను సందర్శించారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి రైతులతో మాట్లాడుతూ రేపటినుండి కొనుగోలు సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని పాత పద్ధతిమాన్యువల్ లోనే ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ ఉషారాణి స్థానిక తహసీల్దారులను సంప్రదించాలని తెలిపారు. వీరి వెంట డీఎస్ఓ నర్సింగరావు డి ఎం శ్రీకాంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ ఉషారాణి తాసిల్దార్ రాజేశ్వరి సీఈఓ మల్లేశం వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

## 10 ఫలితాల్లో సత్తా చాటిన కాకతీయ విద్యార్థులు



**జమ్మికుంట, ఏప్రిల్29 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఎస్సీ2026 ఫలితాల్లో కాకతీయ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారని కాకతీయ విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ అవిర్నేని సుధాకర్ రావు తెలిపారు. కాకతీయ స్కూల్ కు చెందిన చింతల అనిరుధ్ 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి కరీంనగర్ జిల్లా లోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నిలిచాడని తెలిపారు. నాగపూరి సిరిచందన 589, హఫ్సా ఖైనత్ 587, పెద్దోజు శ్రీనిత 585, యంసాని సాత్విక్ 583, సంకీర్త బింధుహాసిని 582, పల్లె అభినయ 581, పింగిలి వికాస్ వర్ధన్ రెడ్డి 581 మార్కులు సాధించి పాఠశాలకు మరోసారి కీర్తి తీసుకొచ్చారని పేర్కొన్నారు. కాకతీయ విద్యాసంస్థలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ఫలితాలను సాధిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తున్నాయని తెలిపారు.

# తీర్మానాలకే పరిమితమైన ప్రజా సమస్యలు... గ్రామ సభలో నిరుత్సాహం



**ముస్తాబాద్, ఏప్రిల్ 29 ( ప్రజాజ్యోతి):**ముస్తాబాద్‌లో నిర్వహించిన గ్రామ సభ ఉద్రిక్తతలకు దారితీసింది. గ్రామంలోని ప్రధాన సమస్యలపై స్పష్టమైన పరిష్కారాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. సభ కొనసాగుతున్న సమయంలోనే పలువురు గ్రామస్తులు మధ్యలోనే ప్రాంగణాన్ని విడిచిపెట్టి వెళ్లిపోవడం గమనార్హం.గ్రామంలో చాలా కాలంగా కొనసాగుతున్న సమస్యలపై గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు ప్రశ్నలు లేవనెత్తినా, ప్రతి ప్రశ్నకు "కమిటీ వేస్తాం... చర్చిస్తాం" అనే సమాధానాలకే పరిమితం కావడంతో అసంతృప్తి వెల్లువెత్తింది. ముఖ్యంగా ఇందిరమ్మ కాలనీలో అక్రమ నిర్మాణాల అంశంపై ఘాటైన చర్చ జరిగింది. దీనిపై గ్రామస్తులు స్పష్టత కోరినా, సర్పంచ్ నుంచి ఖచ్చితమైన చర్యలపై హామీ రాకపోవడం ఆగ్రహానికి దారితీసింది.ఇదే సమయంలో, కొంతమంది స్థానిక మీడియా ప్రతినిధులు కూడా కబ్జాల్లో పాల్గొన్నట్టు తన దృష్టికి వచ్చిందని సర్పంచ్ వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారింది. అయితే ఆ విలేకరి ఎవరన్న దానిపై స్పష్టత ఇవ్వకపోవడం మరిన్ని అనుమానాలకు తావిచ్చింది.గ్రామంలోని లే-అవుట్‌ల వివరాలు, జీపీకి సమర్పించిన స్థలాల అంశంపై అడిగిన ప్రశ్నలకు కూడా సరైన సమాధానాలు రాకపోవడం ప్రజలను నిరాశకు గురిచేసింది. అంతేకాకుండా, పంచాయతీ సెక్రటరీ సమాధానం ఇవ్వడానికి లేచిన సమయంలో సర్పంచ్ అడ్డుకోవడం, ఈఓ కూర్చోవడం సభలో చర్చనీయాంశమైంది. అధికార వ్యవహారంలో ఈ విధానం సరైంది కాదని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. సభ చివర్లో బోర్లు, మోటార్లు, తాగునీటి సమస్యలపై సర్పంచ్-ఉప సర్పంచ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడం ఉద్రిక్తతను మరింత పెంచింది.

## అంబులెన్స్ లోనే ప్రసవం పండంటి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి



**ఇల్లంతకుంట ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటమండలంలోని కందికట్కూరు గ్రామానికి చెందిన పూజ భవాని బుధవారం రోజు పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఈఎంటీ రాజశేఖర్, పైలట్ దినేష్ హుటాహుటిన గ్రామానికి చేరుకుని ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రసవం జరిగింది. భవాని పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిందని తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని, మెరుగైన వైద్యం కోసం ఇద్దరినీ వేములవాడ ఆసుపత్రికి తరలించినట్లు ఈఎంటీ రాజశేఖర్, పైలట్ దినేష్, ఆశ వర్కర్ తెలిపారు.

## పది పలితలలో మోడల్ స్కూల్ హవా



588



586

**ఇల్లంతకుంట ఏప్రిల్ (ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహింకంపేట మోడల్ స్కూల్ విద్యార్థులు బుధవారం రోజు విడుదలైన పదోతరగతి ఫలితాల్లో సత్తా చాటారు పాఠశాలకు చెందిన మెదకొక్కుల హర్షిణి 588బోడ సాయి హర్షిత 586 మార్కులు సాధించి తమ సత్తా చాటారు అని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు పాఠశాల నుండి మొత్తం 94 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని 500 కు పైగా మార్కులు 76 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు

## కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చొప్పదండి, ఏప్రిల్ 29 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ లో సొసైటీ పర్సన్ ఇంచార్జ్ శ్రీమతి జమునారాణి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, మార్కెట్ కమిటీ అధ్యక్షులు కొత్తూరి మహేష్, ఉపాధ్యక్షులు మునిగాల రాజేందర్ లు కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షురాలు పెరుమాండ్ల మానస,కౌన్సిలర్లు కొట్టే సునీత, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, సురేష్, మార్కెట్ డైరెక్టర్ లు నాయకులు,కొట్టే అశోక్, పెరుమాండ్ల గంగయ్య, జిట్ట సంపత్, చిల్ల శ్రావణ్ కుమార్, కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థుల బకాయిలు చెల్లించే వరకు పోరాటం ఆపేది లేదు



**చొప్పదండి, ఏప్రిల్ 29 ( ప్రజాజ్యోతి):** ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే రిలీజ్ చేయాలని డిగ్రీ కళాశాలల బంద్ కు పిలిపిస్తే ఉదయం ఆరు గంటలకి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం బాధాకరమని బిఆర్ఎస్ చొప్పదండి నియోజకవర్గం యువజన విభాగం ఇంచార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల కోసం పోరాటం చేస్తున్న తమను అణిచివేసే దోరణిలో ప్రవర్తించడం తగదని ,ఇప్పటికైనా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులను చదువుకు దూరం చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి నిజంగా పేద విద్యార్థుల పైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని, విద్యార్థులకు సంబంధించిన బకాయిలను వెంటనే కళాశాలలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు యువరాజ్, పట్టణ అధ్యక్షుడు నరేష్, పెద్దెల్లి అనిల్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో అధికారులు



**గంభీరావుపేట ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున నిర్మితమైన మూడు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పేదల సొంత ఇంటి కలను నిజం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పథకానికి ఇది నిదర్శనమని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. రేణుక పట్టు బట్టలు పెట్టారు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. పలువురు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు గృహ సౌకర్యం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయనీ పేర్కొన్నారు. మారుతి రెడ్డి, రాజేందర్, గారి పద్మ, హమీద్, నర్సాగౌడ్, సర్పంచ్ బాలయ్య, ఇందిరమ్మ నాంపల్లి, వార్డు సభ్యులు దేవసాని కృష్ణ, నిశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోటలింగం, ఎడబోయిన ప్రభాకర్ ,మల్యాల రాజ్వీర్, సోషల్ మీడియా వారియర్ గౌరీశంకర్ ,టేకుమల్ల ప్రవీణ్, రాజశేఖర్, వేషాల వెంకటి, శంకర్, పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాలపై పిల్లలపై ఒత్తిడి వద్దు

**వేములవాడ,ఏప్రిల్,28:ప్రజాజ్యోతి.**పదో తరగతి ఫలితాల విడుదల సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు అత్యంత సహనంతో, అవగాహనతో వ్యవహరించాలని చందుర్తి ఎస్ఐ జె. రమేష్ ఒక ప్రకటనలో కోరారు. ఫలితాలతో సంబంధం లేకుండా పిల్లలను ప్రేమతో ఆదరించాలని, తక్కువ మార్కులు వచ్చినా లేదా ఫెయిల్ అయినా వారిని నిందించడం గానీ, తిట్టడం గానీ చేయకూడదని ఆయన సూచించారు. ముఖ్యంగా పిల్లలను ఇతరులతో పోల్చడం వల్ల వారి ఆత్మవిశ్వాసం దెబ్బతింటుందని, అలాంటి పనులు చేయకుండా వారికి భరోసా కల్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉన్నందున, తల్లిదండ్రులు వారి ప్రవర్తనను నిశితంగా గమనిస్తూ వారితో స్నేహపూర్వకంగా మెలగాలని ప్రత్యేకంగా సూచించారు. ఫలితాలు ఆశించిన విధంగా రాకపోతే నిరాశ చెందకుండా, వైఫల్యం విజయానికి తొలి మెట్టు అని పిల్లలకు అర్థమయ్యేలా చెప్పి వారిని ప్రోత్సహించాలని ఎస్సై రమేష్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా కుటుంబ సభ్యులు అండగా నిలవాలని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యాల వైపు సాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"కార్యక్రమం

**చొప్పదండి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు " అనే కార్యక్రమం మే 1 న చొప్పదండి, మే 5న వెదురుగట్ట, మే 6 తేదీ అర్నకొండ, మే 8 న రుక్మాపూర్ గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మమత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇస్తారని పేర్కొన్నారు. గ్రామాలకు వచ్చి వ్యవసాయంలోమెలకువలు ,చేపట్టవలసిన శాస్త్రీయ పద్ధతుల గురించి వివరిస్తారని చెప్పారు. కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో మెలకువలు తెలుసుకొని వివిధ శాస్త్ర పద్ధతులను నేర్చుకొని విజయవంతం చేయాలని కోరారు.



## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం నిర్వహణ

**ముస్తాబాద్, ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఆకుల నరేష్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి విచ్చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించి, లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నదానంమహాదానం



**వేములవాడ,ఏప్రిల్,29:ప్రజాజ్యోతి.**ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వ హిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదల కు అన్నార్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించడం జరిగిందని *నేటిఅన్నదాతలుగా* పెళ్ళిరో జు సందర్భంగా వొడ్యాల వేణు హరిత దంపతులు మీ ఇంట్లో జరిగే శుభకార్యాలకు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తు లకు ఒక్కపూట అన్నదానం చే యల నుకునే దాతలు ట్రస్టు సభ్యుల ను గాని ట్రస్ట్ నంబరు 92 4693 9388కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహే ష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు ప్రతాప నటరాజు సగ్గు రాహుల్ పసుల శ్రీనివాస్ పిన్నింటి హనుమాండ్లు మఠం శి వ కుమార్ తదితరులు పాల్గొ న్నారు

## పంచాయతీ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం

**చొప్పదండి, ఏప్రిల్ 29 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామంలో ఎంపీడబ్ల్యూఎస్, గ్రామ పంచాయతీ ఉద్యోగి లక్ష్మణ్ అకస్మాత్తుగా మరణించినందున, కుటుంబానికి పంచాయతీ నిధుల నుండి రు .10,000 తక్షణ ఆర్థిక సాయం అందజేసినట్లు మండల పంచాయతీ అధికారి రాజగోపాల్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి వహీజుద్దీన్, బిల్ కలెక్టర్ వసిరజ తదితరులు పాల్గొన్నారు.



## పదోతరగతి పలితలలో సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థినుల హవా



**ఇల్లంతకుంట ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)**బుధవారం వెలువడిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంత కుంట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీఖ సంక్షేమ బాలికల పాఠశాల కు చెందిన విద్యార్థినిలు సత్తా చాటారు. సోషల్ వేల్ఫేర్ స్కూల్లో పదవ తరగతి పరీక్షల్లో మందాటి హనీ 586 మార్కులు సాధించి టాపర్ గా నిలువగా, బాలసాని రుచిత 580 మార్కులతో రెండవ స్థానంలో నిలిచి బాలికలదే పై చేయ ని నిరూపించారు.. ఉత్తమ మార్కులు కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణీ , ఉపాధ్యాయినీలు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.



## మైతాపూర్ గ్రామంలో రక్తదాన శిబిరం

**రాయికల్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో బుధవారం రోజు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, జగిత్యాల శాఖ, మరియు మైతాపూర్ గ్రామ యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్ మరియు ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. డాక్టర్ నీలారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం అనేది మనం చేయగలిగే అత్యంత గొప్ప సేవ. ఒక్క రక్తదానం ద్వారా ప్రమాదాల్లో గాయపడినవారు, శస్త్రచికిత్సలో ఉన్నవారు, ప్రసూతి స్త్రీలు, చిన్నపిల్లలు వంటి అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చు అని వారు తెలిపారు. గ్రామంలోని 35 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి సూపరింటెంట్ ఆఫ్ జనరల్ హాస్పిటల్ జగిత్యాల డాక్టర్ విజయ్, గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ మరియు వార్డ్ మెంబర్లు, బత్తిని శ్రీనివాస్ పరమేష్, కొల్లవేణు నేమిళ్ల స్వామి రెడ్డి, బూస గంగ మల్లయ్య అనుమల సత్యనారాయణ గ్రామ ప్రజలు యువకులు రక్తదానం చేశారు. రక్తదాన శిబిర నిర్వాహకులు దొంగ జితేందర్, సద్ది మైపాల్, మోత్కూరి శ్రీనివాస్, రాజనాల మధు, అమరేందర్, శివనితి గంగారెడ్డి, రక్త దాతలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పంటల మార్పిడి, నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన



**కథలాపూర్, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):** మండలంలోని బొమ్మెన రైతు వేదికలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఏఓ యోగిత ఆధ్వర్యంలో నిర్వహించారు. పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త సుజాత రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాల సాగు, తక్కువ యూరియా వినియోగం, నానో యూరియా, నానో డీఏపీ వాడకం, పంటల మార్పిడి విధానం, ప్రకృతి వ్యవసాయం, పచ్చిరొట్ట పంటల సాగు, నేల ఆరోగ్యం పరిరక్షణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వరి కోత అనంతరం పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం వల్ల భూసారానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. కె. యోగిత, కె. మౌనిక, సుధాకర్, రైతులు, ఆయిల్ పామ్ సాగు రైతులు పాల్గొన్నారు.

# సర్పంచుల అవమానంపై చర్యలకు ఉన్నతాధికారుల ఆదేశం



**సైదాపూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** హుజురాబాద్ మండలం సింగపూర్ గ్రామంలో సైదాపూర్,వీణవంక రెండు మండలాల సర్పంచులకు శిక్షణ తరగతుల సందర్భంగా మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ సర్పంచులకు జరిగిన అవమానంపై ఉన్నతాధికారులు స్పందించారు. బాధ్యులైన అధికారులపై విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్ మరియు పంచాయతీరాజ్ కమిషనర్ కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జ్ తిప్పారపు సంపత్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక అంశాలను ప్రస్తావించారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న సర్పంచులను నిలబెట్టి, ప్రభుత్వ అధికారులు కుర్చీలలో కూర్చుని ఫోటోలు దిగడం వారి అహంకారానికి నిదర్శనమని, ఇది ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనపై గతంలోనే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్ కమిషనర్, మహిళా కమిషన్ మరియు మానవ హక్కుల కమిషన్‌కు పక్కా సాక్ష్యాలతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మహిళా సర్పంచులకు జరిగిన అవమానాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్, దీనిపై తక్షణమే నివేదిక సమర్పించాలని కరీంనగర్ కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. పంచాయతీరాజ్ రాష్ట్ర కమిషనర్ కూడా ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారని సంపత్ పేర్కొన్నారు.అధికారుల వైఖరి మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. మహిళా, అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడటమే మా లక్ష్యం అని తిప్పారపు సంపత్ అన్నారు.

## విశ్వబ్రాహ్మణులను ఉపకులాలుగా విభజించవద్దు



**ధర్మారం,ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి న్యూస్):**విశ్వబ్రాహ్మణులను ఉపకులాలుగా విభజించి కుల గణనలో చూపించడం అన్యాయమని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ చెల్లోజు రాజు పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా పరిధిలోని ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి, విశ్వకర్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఎర్రోజ్ బిక్షపతి పిలుపుమేరకు జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చెల్లోజు రాజు మాట్లాడుతూ,ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో విశ్వబ్రాహ్మణులను వృత్తుల ఆధారంగా ఉపకులాలుగా విభజించడం దురదృష్టకరమన్నారు.వృత్తిని కులంగా పరిగణించడం వల్ల తమ జాతి స్థాయిని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.గత ప్రభుత్వ కాలంలోనూ తమ సమస్యలను పలుమార్లు మంత్రులు,ఎమ్మెల్యేలకు వినిపించినప్పటికీ పట్టించుకోలేదని తెలిపారు..విశ్వబ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యమని, కుల గణనలో తమను ఒకే కులంగా పరిగణించి బీసీబీ కేటగిరీలో క్రమ సంఖ్య 21లో చేర్చి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామగిరి రాజమౌళి,పట్టణ అధ్యక్షులు నాగుల మల్యాల ప్రసాద్, సి.పెల్లి శ్రీనివాస్ చారి,వాడకాపురం నాగభూషణం,నూతి రవీందర్,రమేష్, సతీష్కపాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి అడ్లూరీ

**ఎండపల్లి, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి** పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు, బుధవారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు ను లబ్ధిదారులతో కలిసి మంత్రి ప్రారంభించారు, ఈ సందర్భంగా లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య భూలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు, అలాగే భూసారపు భూలక్ష్మి భూమయ్య దంపతుల కుమారుడు రాకేష్ వివాహం అంజలితో కాగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ నూతన వధూ వరులను సందర్భంగా ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు,

# పాడైపోతున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు,?

- **ఆత్మగౌరవ ఇండ్ల కోసం ఏండ్ల తరబడి ఎదురు చూపులు,**
- **అసంపూర్తి నిర్మాణాలతో, ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు,**



**ఎండపల్లి, ఏప్రిల్ 29,ప్రజా జ్యోతి,** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట, చర్లపల్లి గ్రామాలలో గత ప్రభుత్వం 2018 లో అప్పటి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగింది, అప్పటి నుండి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టుడు మొదలు పెట్టీ స్లాబ్ వరకు పూర్తి చేసి ఇంకొన్ని ,మధ్యలో అసంపూర్తిగా ఆపివేయడంతో ,ఏండ్లకు ఏండ్లు గడిచి పాడుపడుతున్నాయి. పేదల ఆత్మగౌరవ ఇండ్లు అంటూ లక్షలు ఖర్చు చేసి కట్టిన ఇండ్లు ఎవరూ పట్టించుకోకపోవడంతో దెబ్బ తింటున్నాయి. పశువుల పాకలుగా మందు బాబులకు అడ్డాలుగా మారుతున్నాయి,సొంత ఇల్లు లేని పేదలు, కిరాయి ఇండ్లలో ఇబ్బందులు,పడుతూ కొత్త ఇండ్లు ఎప్పుడిస్తరో అని ఏండ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. సొంతిండ్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. ఎండపల్లి మండలంలోని 2 గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గుల్లకోట గ్రామంలో మొదటి, రెండో దశలుగా 25 డబుల్ బెడ్రూం ఇండ్లకు అర్హులైన వారి నుండి అధికారులు గ్రామసభ పెట్టి లబ్ధిదారులను డ్రా ద్వారా సెలెక్ట్ చేశారు. కానీ సంవత్సరాలు దాటినా ఇండ్లను పూర్తి చేయలేదు. లాటరీలో పేరెల్లిన కొందరైతే చూసిచూసి అప్పులు చేసి మరి ఇల్లు నిర్మించుకుంటున్నారు ,ఏండ్లు గడిచిన గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ,ఇండ్లు పూర్తి చేయలేదనీ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి, ప్రస్తుతం అక్కడ ,చుట్టూ చెట్ల పొదలతో నిండుకొని , ఆకతాయిలకు అడ్డాలుగా మారే అవకాశాలు ఉన్నాయని,ఇకనైనా నూతనంగా కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం,అధికారులు దృష్టి సారించి, అసంపూర్తి నిర్మాణాలు పూర్తిచేసి, లేదా ఉపయోగకరం కాదనీ ప్రభుత్వం అధికారులు భావిస్తే, నిర్మాణం మొత్తం కూల్చివేసి మళ్లీ కొత్తగా నిర్మాణం చేపట్టైనా సరే భూమి లేని పేదలకు ఇళ్లు అందేలా చర్యలు చేపట్టాలని ప్రజా ప్రభుత్వాన్ని అధికారులను ఇళ్లు లేని పేద ప్రజలు కోరుతున్నారు,

**- ఎందుకు కట్టి వదిలేసింద్రో అర్థం అవుతలేదు,**
**జెల్ల శ్రీనివాస్, చర్లపల్లి గ్రామం,**

కట్టిన ఇండ్లను పూర్తి స్థాయిలో పూర్తి స్థాయిలో నిర్మించక ,గత ప్రభుత్వం నిర్లక్ష్యం,కారణంగా ఇళ్లు పూర్తి గాక ఎంపిక చేసి ఏళ్లకు ఏళ్లు గడిచిపోయినా. ఇంతవరకు ఇండ్లు పూర్తి కాలేదు,ఎందుకు కట్టింద్రో అర్థమైతలేదు, వెంటనే ఇల్ల నిర్మాణాలు పూర్తి చేసి భూమి నుండి పేదలకు అందిస్తే బాగుంటుంది,

**- ఇళ్లు లేని పేదలకు ఇళ్లు అందేలా చూడాలి,నల్ల శ్రీజ గుల్లకోట**

గుల్లకోటలో కూడా డబుల్ బెడ్రూం ఇండ్లు అసంపూర్తిగా కట్టి ఏళ్లు గడుస్తున్నాయి కానీ ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా పూర్తి నిర్మాణంగాలే,ఎవరికీ ఇయ్యలే. లక్షలు పెట్టి ఇండ్లు ఎందుకు కట్టింద్రో మాకైతే అర్థమైతలేదు. కట్టి ఏం లాభం, సొంతిండ్లు లేనోళ్లు ఇగ మాకు పక్కా వస్తుందని చాల సంతోష పడ్డారు కానీ ఎండ్లయినా ఇండ్లు పూర్తి చేయలేదు,ఎవలికీ ఇయ్యలేదు, కొందరు చూసి చూసి అప్పు చేసి ఇళ్లు నిర్మించుకొన్నారు,ఇంకొందరు ప్రభుత్వం పైన ఆశలతో ఎదురు చూస్తున్నారు,ఈ ప్రజా ప్రభుత్వం అయిన మొత్తానికి భూమి లేని పేదలకు, దివ్యాంగులకు ఇళ్లు మొదటిప్రాధాన్య కల్పించి నిర్మించి ఇస్తే బాగుండు,

# రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.**




**జగిత్యాల రూరల్,ప్రిల్29 (ప్రజా-జ్యోతి):**రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని చల్ గల్, తాటిపెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ధాన్యం సేకరణ తీరును, తూకం విధానాన్ని, తేమ శాతాన్ని మరియు కేంద్రాల వద్ద రైతులకు కల్పించిన వసతులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగంగా చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం నిర్ణయించిన 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలి. నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని సేకరించి, వెంటనే మిల్లులకు తరలించాలి. క్లస్టర్ అధికారులు కేంద్రాల వద్ద తాగునీరు, ఓఆర్ఎస్ (ORS) ప్యాకెట్లు, షేడ్ నెట్లు మరియు తూకపు యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో నిరంతరం పర్యవేక్షించాలి. వాతావరణ మార్పుల దృష్ట్యా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ధాన్యం తడవకుండా తగినన్ని టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలి. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఆర్డీఓ (DRDO) రఘువరన్, స్థానిక తహసీల్దార్ (ఎమ్మార్వో), ఎంపీడీవో మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఉత్తమ విద్యార్థులకు అభినందనలు,

**ఎండపల్లి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి,పాఠశాలకు చెందిన ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బుధవారం రోజున గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ పంచాయతీ పాలక వర్గం సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు,సంజన 546 శ్రీకాంత్ 531,అలోక్ వర్ధన్ 531,సిద్దు 530 అలాగే 500 మార్కులు దాటిన విద్యార్తులు మహిత 529,అక్షయ 526వైష్ణవి 521,వైశాలి 514 పలువురు మహిత అక్షయ వైష్ణవి తదితర విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించారు, ప్రధానోపాధ్యాయులు మునిందర్ , ఉపాధ్యాయ బృందం,గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామస్తులు యువత పాల్గొన్నారు,



## ఐకెపి సెంటర్ ప్రారంభం

**కొడిమ్యాల, ఏప్రిల్ 29,(ప్రజాజ్యోతి):**మండల అప్పారావుపేట గ్రామ పరిధిలో ఐకెపి సెంటర్‌ను సర్పంచ్ బండ (వేల్పుల) వినీల నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్వో నరేష్‌హాజరయ్యారు. ఏపిఎం మల్లేశం, డిటి, ఉపసర్పంచ్ రేకులపల్లి తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు పొన్నం అజయ్ గౌడ్, పండుగ శ్రీనివాస్, నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మోతే మల్లారెడ్డి,జగన్, గంగారెడ్డి,ఎల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి ఫలితాల్లో జగిత్యాల జోరు

**జగిత్యాల ప్రతినిధి,ఏప్రిల్29 (ప్రజాజ్యోతి):** పదో తరగతి ఫలితాల్లో జగిత్యాల జిల్లా మరోసారి సత్తా చాటింది. మార్చి 13 నుండి ఏప్రిల్ 15 వరకు జరిగిన ఎస్ఎస్సి (SSC) పరీక్షలలో జిల్లా 98.87 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానాన్ని కైవసం చేసుకుంది. గతేడాది సాధించిన అదే స్థానాన్ని ఈసారి కూడా పదిల పరుచుకోవడం విశేషం. విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులు ఈ ఫలితాలపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:జిల్లావ్యాప్తంగా పరీక్షలకు హాజరైన 12,687 మంది విద్యార్థులకు గాను, ఏకంగా 12,544 మంది విద్యార్థులు అద్భుత విజయాన్ని సాధించారు.విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకం, మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు.ఈ అద్భుత విజయానికి కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, వివిధ మండలాలవిద్యాధికారులు , పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జిల్లా విద్యాధికారి కె. రాము, పలువురు ఎంఈఓలు, జిల్లా కోఆర్డినేటర్లు మరియు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా సాధించిన ఈ ఫలితంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## పది ఫలితాల్లో పబ్లిక్ స్కూల్ ప్రభంజనం




**కోరుట్ల, ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి**పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ (కేపీఎస్) మరోసారి తన ప్రతిభను ఘనంగా చాటుకుంది. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 56 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ విజయవంతంగా ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. పాఠశాల విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో గుంటుక రిషిత్, అధే వైష్ణవి ఇద్దరూ 580 మార్కులు సాధించి సంయుక్త ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం సమిష్టి ఫలితంగానే ఈ అద్భుత విజయాన్ని సాధించగలిగామని పాఠశాల వర్గాలు వెల్లడించాయి.ఈ సందర్భంగా కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూ, ఈ ఫలితాలు మా పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనం. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల విశ్వాసం కలిసివచ్చినప్పుడు ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయి.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం ఘనంగా అభినందించారు. పదవ తరగతి ఫలితాల్లో మరోసారి అగ్రస్థానంలో నిలిచిన కోరుట్ల పబ్లిక్ స్కూల్, నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలుస్తూ కోరుట్లలో విద్యా రంగంలో తన ప్రత్యేక స్థానాన్ని మరింత బలపరుచుకుంది. ఈ విజయంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు.

## పని ప్రాంతంలో కూలీలకు వసతులు కల్పించాలి...

**రామడుగు, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** ఉపాధి హామీ పని ప్రాంతంలో పూరీలకు సరిపడా వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను రామడుగు ఎంపీడీవో రాజేశ్వరి ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం రామడుగు మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి ఉపాధి హామీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీలతో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉదయం 6 నుండి 10 గంటల వరకు మాత్రమే పనులు చేయాలని,కొలతల ప్రకారమే పనులు చేయాలని, కూలీలను వీలైనంత పెంచాలని అన్నారు.వారి వెంట గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్, పంచాయతీ కార్యదర్శి సూర్య ప్రకాష్,ఏ పి ఓ రాధ,కారొబార్ రమేష్, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కోరుట్లరూరల్,ఏప్రిల్29 ప్రజాజ్యోతి:** పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, చిన్ననాటి స్నేహితులను కలుసుకున్న ఆనందంలో ఆ విద్యార్థుల కళ్లు మెరిశాయి. మండలంలోని మోహన్‌రావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200102 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మంగళవారం వెంకటాపూర్ గుట్ట వద్ద ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.దశాబ్దాల తర్వాత ఒకరినొకరు కలుసుకున్న పూర్వ విద్యార్థులు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేసి తమ కృతజ్ఞతను చాటుకున్నారు.చదువుకున్న పాఠశాల మీద మమకారంతో, పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగావిద్యార్థులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, సుగంధ, నిర్మల, శ్రీవాణి, రజిత ,ప్రతిమ ,సుమ ,పద్మ, పూర్ణిమ ,సుమలత రంజిత్ ,మహేష్, రాజేందర్ ,రాకేష్ సోంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## SSC 2026 ఫలితాల్లో హంసిణి స్కూల్‌కు శతశాతం విజయం




**వేములవాడ,ఏప్రిల్,29:ప్రజాజ్యోతి.**SSC 2026 ఫలితాల్లో హంసిణి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా R. అక్షయ 561 మార్కులతో, N. విజయ్‌వాల్ 560 మార్కులతో టాపర్లుగా నిలిచారు. మొత్తం 47 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులై 100 శాతం పాస్ రిజల్ట్ సాధించారు. విశేషంగా, 17 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కలిసి ఈ విజయానికి దారితీసినట్లు తెలుస్తోంది.లాగే ఈ విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో కొడిమ్యాల విద్యార్థుల ప్రతిభ


అక్షయ 558/600


అజ్మఫిన్ 573/600

**కొడిమ్యాల, ఏప్రిల్ 29 (ప్రజా-జ్యోతి):**పదో తరగతి ఫలితాల్లో కొడిమ్యాల మండల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కేజీబీవీ కొడిమ్యాల విద్యార్థిని జి. అక్షయ 558 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా భారతి స్కూల్‌కు చెందిన అజ్మ అఫ్షిన్ 572 మార్కులతో మండల టాపర్‌గా నిలవడం విశేషం.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## కూలీలకు వసతులు కల్పించాలి

- ఎంపీడీవో రాజేశ్వరి...
- ఉపాధి హామీ పనుల పరిశీలన....



**రామడుగు, ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి)** ఉపాధి హామీ పని ప్రాంతంలో పూరీలకు సరిపడా వసతులు కల్పించా లని సంబంధిత అధికారుల ను రామడుగు ఎంపీడీవో రాజేశ్వరి ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం రామడుగు మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి ఉపాధి హామీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీలతో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉదయం 6 నుండి 10 గంటల వరకు మాత్రమే పనులు చేయా లని,కొలతల ప్రకారమే పనులు చేయాలని, కూలీలను వీలైనంత పెంచాలని అన్నారు.ఈ సందర్భంగా వారి వెంట గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్, పంచాయతీ కార్యదర్శి సూర్య ప్రకాష్,ఏ పి ఓ రా ధ,కారొబార్ రమేష్, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.





## పదో తరగతి ఫలితాల్లో గాయత్రీ విద్యానికేతన్ ఘన విజయం 100%ఉత్తీర్ణత

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి;**ఏప్రిల్ 29, 2026 బుధవారం విడుదలైన ఎస్ఎస్సి ఫలితాలలో స్థానిక పెద్దపల్లి పట్టణం లోని గాయత్రీ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి విశేష ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. బి. విక్షిత్ 583 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందగా, నూర్ ఫాతిమా 582, పి. సుబీక్షన్ 581, బి. గీతిక 579, అమీమా తహీన్ 578, జే. సాహితీ ప్రియ 575, జి. అశ్విత్ కౌండిన్య 575, ఎన్. హరిని 572, యు.చక్రిక 571, సిహెచ్.లయవర్ధిని 571 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు.అలాగే భూసారపు విక్షిత్ తెలుగులో 100కు 100 మార్కులు సాధించడం పాఠశాలకు గర్వకారణమని సంస్థ చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ తెలిపారు.ఈ పరీక్షలకు హాజరైన మొత్తం 61 మంది విద్యార్థు లు 61 మంది ఉత్తీర్ణత సాధించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అదేవిధంగా 500 మార్కులకు పైగా 36 మంది విద్యార్థులు సాధించడం విశేషమని అన్నారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిప ల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంకతో పాటు ఉపాధ్యాయులు స్వజన, గౌసియా, లింగేశ్వర్, రాజ్ కుమార్, సదానందం, సంయుక్త, మహేష్, రిజ్వాన్ విద్యార్థులను అభినందించారు.

## టాపర్ గా బి.మనస్విని 570మార్కులు



**ధర్మారం,ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి న్యూ-స్):**పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ధర్మారం మండలం 99.3 శాతం ఉత్తీర్ణతతో అద్భుత ప్రతిభ కనబరిచిందని మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు.ఈ సంవత్సరం ధర్మారం మండలం నుండి మొత్తం710 మంది విద్యార్థు లు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా,వారి లో 705 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.మండలంలోని పెరుక పల్లి,మల్లాపూర్, పత్తిపాక, కటికెనపల్లి, కొత్తూరు, దొంగతుర్తి, నర్సింహుల పల్లి,రచ్చపల్లి ఉన్నత పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాయి.ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రభాకర్ మా ట్లాడుతూ,అద్భుత ఫలితాలు సాధించిన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యా యులను, ఉపాధ్యాయ బృందాన్ని, ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.వి.సంజన 564/600,ఎం.సౌమ్య 562/600 సాధించి మండల స్థాయిలో మంచి ఉత్తీర్ణత సాధించారు.34 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఈరవేణి తెలిపారు.

# జగిత్యాల ప్రభుత్వ దవాఖానలో 'డిజిటల్' దైన్యం!

- పేదల ప్రాణాలతో చెలగాటం..
- అధికారుల నిర్లక్ష్యంపై రోగుల ఆగ్రహం

**జగిత్యాల ప్రతినిధి,ఏప్రిల్29 (ప్రజా-జ్యోతి):**జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతోంది. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమ ని ప్రభుత్వం చెబుతున్న మాటలకు, క్షే త్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. కనీసం రిపోర్టులు ఇచ్చేందుకు పేపర్లు కూడా లేని దుస్థితి లో ఈ ఆసుపత్రి ఉండటం గమనార్హం.

**ఫోటో తీసుకో.. అదే రిపోర్టు ఇదే!**

గుండె సంబంధిత సమస్యలతో ఆసు



పత్రికి వచ్చే రోగులకు ఈసీజీ (ECG) తీయడం అనివార్యం. అయితే, ఈసీజీ రిపోర్టును ప్రింట్ ఇచ్చేందుకు పేపర్లు అందుబాటులో లేవని సిబ్బంది చెబుతు న్నారు. , స్క్రీన్ పై వచ్చే గ్రాఫ్ ను రోగుల ఫోన్లలో ఫోటో తీసి పంపిస్తున్నారు.

**ఎక్స్‌రే విభాగానిదీ అదే దారి:**

ఎక్స్‌రే రిపోర్టుల విషయంలోనూ ఇదే తంతు కొనసాగుతోంది. ఫిల్మ్ లేదా ప్రింట్ ఇవ్వకుండా, మొబైల్ లో ఫోటో తీసుకోవాలని సిబ్బంది సూచిస్తున్నారు.

**స్మార్ట్ ఫోన్ లేనివారి పరిస్థితి ఏంటి?**

ఈ వింత పోకడల వల్ల నిరుపేదలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. "మా దగ్గర కెమెరా ఫోన్లు లేవు.. రిపోర్టు ఎలా అని అడిగితే, మేము డాక్టర్ ఫోన్‌కు పంపించాం, అక్కడికి వెళ్లండి అని సిబ్బంది మమ్మల్ని వెళ్లగొడుతున్నారు. డాక్టర్ దగ్గరికి వెళ్తే రిపోర్టు అందలేదని అంటున్నారు." అని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలో ని ప్రధాన ఆసుపత్రిలోనే ఇలాంటి పరి స్థితులు ఉండటంపై స్థానికులు, రోగుల బంధువులు వ్యక్తం చేస్తున్నారు.కనీసం ఈసీజీ పేపర్లు, ఎక్స్‌రే ప్రింట్ పేపర్లు కొనుగోలు చేయలేని స్థితిలో ఆసుపత్రి యాజమాన్యం ఉందా?

**ప్రభుత్వ నిధులు ఏమవుతున్నాయి?**

అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే పేదలకు ఈ తిప్పలు తప్పడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్న తాధికారులు స్పందించి ఆసుపత్రిలో అవసరమైన సామగ్రిని అందుబా టులో ఉంచాలని, పేదలకు ఇబ్బంది కలగకుండా చూడాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నవీన్



**వేములవాడ,ఏప్రిల్,29:ప్రజాజ్యోతి.**టీ డబ్ల్యూ జేఫ్ వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో టి డబ్ల్యూ జె ఎఫ్ ప్రెస్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన బొప్ప బి క్షపతి ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన గొల్లపల్లి వేణు, ఉపాధ్యక్షులుగా కవ్వాల సురేందర్, కోశాధికారి సాహిద్ పాషా , సహాయ కార్యదర్శి మోటం సంజీవ్ చిత్రం ప్రసాద్ లను యూత్ కాంగ్రెస్ బృందం ప్రత్యేకంగా శుభాకాంక్షల లను తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర కీలకమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా యూత్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ మీడియాకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. సాగర్, అర్బన్ తిరుపతి, పాషా, శ్రీనివాస్, సన్నీ, కార్యకర్తలు పాల్గొన్నారు





## 10లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రిన్సిపాల్ .అనుముల పోచం.**

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)**కాల్వ శ్రీరాంపూర్ మం డలంలోని. మల్యాల మోడల్ స్కూల్లో. పదో తరగతి. చదువుకుం టున్న. మండల కేంద్రానికి చెందిన పిల్లలమర్రి సాయి శివాని కి. 571 మార్కులు సాధించి. మండల టాపర్గా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన హైలీ జ్ఞానిక .562 రెండో స్థానంలో నిలిచారు. ఇప్పలపల్లి. గ్రామానికి చెందిన. జిల్లాల కీర్తన. 526 మార్కులు. పందిళ్ళ గ్రామానికి చెందిన వెలిశాల అక్షయ .524 మార్కులు సాధించి. మండల టాపర్ గా నిలిచినట్లు .



## పదిలో శ్రీ ప్రగతి విద్యార్థుల ప్రభంజనం

**రామడుగు,ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి)** :ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో రామడుగు మండలం గోపాలరా వుపేట గ్రామంలోని శ్రీ ప్రగతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇందులో నెమ లికొండ కార్తీక్ 600 మార్కులకు గాను 566, నునుగొప్పల శృతి కీర్తన 564, దూలం లక్ష్మీ కార్తిక 561 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ చాటడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 30 మంది విద్యార్థులలో 20 మంది 500 పైగా మార్కులు సాధించిన ట్లు కరస్పాండెంట్ రాధాకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మునీందర్ రెడ్డి,డైరెక్టర్లు,ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,ఏప్రిల్,29:ప్రజాజ్యోతి.**చందుర్తి మండలం, అనంత పల్లి గ్రామంలో శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆ సీతారా ముల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాల తో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు., ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలు విడుదల

- జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద.

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి:**జిల్లాలో 2026 పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు జరిగిన ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రా ల్లో మొత్తం 7,488 మంది విద్యార్థులు (బాలురు 3674,బాలికలు 3814) హాజరుకాగా, వారిలో 7,316 మంది (బాలురు 3566, బాలికలు 3750) ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 97.70 శాతం ఉత్తీర్ణత నమోదైందని, రాష్ట్ర స్థాయిలో పెద్ద పల్లి జిల్లా 16వ స్థానాన్ని కైవసం చేసుకుందని ఆమె వెల్లడించారు. పదవ తరగతి ఫలితాల సాధనలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు



,విషయ బోధన ఉపాధ్యాయులకు, పాఠశాల విద్యాశాఖ సిబ్బందికి జిల్లా విద్యాశాఖాధికారి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఎస్ ఎస్ సి ఫలితాల్లో కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




**కరీంనగర్ ఎడ్యుకేషన్,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి ):**కరీంనగర్ పట్టణం కట్టరాంపూర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు 2026 పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల పేరును నిలబెట్టారు. క్రమశిక్షణతో కూడిన విద్య, ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణ వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. టాప్ స్కోరర్లు మరియు వారి వివరాలు :పాఠశాల విద్యార్థులలో అత్యధికంగా ఎం. మధు శ్రీ 583/600 మార్కులతో టాపర్‌గా నిలిచింది.ఎం. మధు శ్రీ 583,కె. వేణు: 581,కె. శశ్విత: 557, ఎన్. అంజలి: 554,ఎస్. లక్ష్మి ప్రసాద్: 546,ఏ. కాజల్: 523, వికాస్ రాజ్ 517, సాత్విక్ 509, హర్షిత 505 మార్కులు సాధించారు.మొత్తంగా 22 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 9 మంది విద్యార్థులకు 500 పైచిలుకు మార్కులతో పాటు 100% ఉత్తీర్ణత సాధించారని వ పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల కష్టానికి, ఉపాధ్యాయుల బోధనా పటిమకు ఈ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ఇంతటి గొప్ప ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి సహకరించిన తల్లి దండ్రులను పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ గున్నాల అర్చన, అధ్యాపక బృందాన్ని అభినందించారు.



## పురపాలక సాధారణ సమావేశం

**సుల్తానాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** పురపాలక సంఘ సాధారణ సమావేశం బుధవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మొత్తం 29 అంశాలను చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు.పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ డ్రెయిన్‌లు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. మొదటి వార్డులో మహిళా సంఘ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడం, వివిధ వార్డుల్లో బోర్‌వెల్లు వేయడం, వీధి దీపాల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత, గరిగె శోభారాణి, బాకం సాయి కిరణ్, వరప్రదీప్ ఊట్ల, చింతల రాజు, ప్రభాకర్, శంకరమ్మ, అమిరిశెట్టి శ్రావణి, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజులపాల్గొన్నారు.



## వరద కాలువ నిర్మాణ పనులు చేపట్టాలి

**తిమ్మాపూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):**చిగురుమామిడి మండలంలో సాగునీరు అందక పంటలు ఎండి పోతున్నందున సాగునీరు అందించాలని,వరద కాలువ నిర్మాణ పనులు,మరమ్మత్తులు చేయాలని శ్రీరాంసాగర్ వరద కాలువ చీఫ్ ఇంజనీర్ కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే వెంకటరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు.సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుఅందె స్వామి,కేదారి,సిపిఐ జిల్లా లక్ష్మారెడ్డి,బోయిని అశోక్,లక్ష్మి, తిరుపతి, సమ్మయ్య, రాజు, జిల్లా చిన్న స్వామి,బూడిద సదాశివ ఉన్నారు.

## 10 ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 29( ప్రజాజ్యోతి ):**బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో శ్రీ చైతన్య బోయవాడ బ్రాంచ్ విద్యార్థుల ప్రతిభ కనబరిచారు.600 మార్కులకు గాను ఇద్దరు విద్యార్థులు ఈగం నాగరాణి,పంజాలవర్షిత్ 583 మార్కులు సాధించారు, 100% ఉత్తీర్ణత సాధించారు ఈ ఫలితాలపై ప్రిన్సిపల్ పద్మజా హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. ఏజీఎం రాజు ప్రవీణ్ డీన్ విజయకృష్ణ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.



## 10లో వేద వ్యాస పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**ప్రిన్సిపాల్ .జూపాక. ఉమాసాగర్.**




కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. గల .వేద వ్యాస పాఠశాల విద్యార్థులు. పదో తరగతి.పరీక్షలో . అత్యధిక.ప్రతిభ కనబరిచి. అత్యధిక మార్కులు సాధించి. సత్త చాటారు. ఇందులో విజయ గిరి. లక్ష్మి ప్రణతి 554. తిర్రి.నివేదిత. 532. జునుమాల అక్షిత 523. కారంగుల హన్సిని 502. మార్కులు సాధించి టాపర్లు గా.నిలిచారు. వీరిని. బుధవారం రోజున. పాఠశాల ప్రిన్సిపాల్ జూపాక ఉమాసాగర్ .డైరెక్టర్ దివాకర్ల తో .పాటు ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు .అభినందించారు.

## పోలీస్ స్టేషన్ కు కూలర్ అందజేత



**తిమ్మాపూర్ ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :**-కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామానికి చెందిన ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి కుమారుడు అశోక్ రెడ్డి ఎల్ ఎం డి పోలీస్ స్టేషన్ కు కూలర్ ను అందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రేయి అనక పగలనక ప్రజలకోసం కష్టపడుతున్న పోలీస్ వారికి కొంత విశ్రాంతి తీసుకొనేందుకు కూలర్ ని ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బందితో పాటు ఎద్ల అంజిరెడ్డి,కొండ్ర రాజు,వాల కౌశిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

## టేకుర్తి మోడల్‌స్‌ల్‌కు వంద శాతం ఫలితాలు


అశ్రిత


M. ఫినేహాస్


కె. వరుణ్ తేజ

**ఇల్లందకుంట ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):**బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాల ప్రిన్సిపల్ డి. అయిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు.పాఠశాలకు చెందిన విద్యార్థుల్లో కె. వరుణ్ తేజ 524 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. ఎం. ఫినెహాస్ 513, టి. అశ్రిత 510, టి. శ్రీనిధి 508, ఎం. పావని 500, పి. వర్షిత 500, ఎం. పవన్ కుమార్ 497, పి. బిందు ప్రియ 490, టి. సాహిత్య 484 మార్కులు సాధించి మంచి ప్రతిభ ప్రదర్శించారు.మొత్తం పరీక్షలకు హాజరైన 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు విద్యా ప్రయాణంలో మరింత విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.



## మునిసిపల్ సాధారణ సమావేశంలో



**వేములవాడ,ఏప్రిల్,29:ప్రజా-జ్యోతి.:** వేములవాడ పట్టణం లో ముని సిపల్ బుధవారం రోజున కార్య లయం లో వేములవాడ మున్సి పల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ శ్రీ పుల్కం రాజు అధ్యక్షత న కమిషనర్ కే.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరి గింది ఈ సందర్భంగా వేములవాడ మునిసిపల్ సమావేశంలో ఏజెండా 34 అంశాలు మొత్తం ప్రవేశ పెట్టగా అన్ని అంశాలను పాలకవర్గం ఆమోదించింది అని చైర్మన్ పుల్కం రాజు కమిషనర్ కె సంపత్ కుమార్ తెలిపారు.వార్డు కౌన్సి లర్స్ మున్సిపల్ అధికారులు పాల్గొనడం జరిగింది.

## సెయింట్ మేరీస్ పాఠశాలలో కాంపల్లి మహాలక్ష్మి టాప్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 29: (ప్రజా జ్యోతి)** పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థిని కాంపల్లి మహాలక్ష్మి ప్రతిభ చాటింది. మొత్తం 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, మహాలక్ష్మి క్రమశిక్షణతో చదువుతూ ప్రతిరోజూ లక్ష్య సాధన కోసం కృషి చేసిందని తెలిపారు. ఆమె విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు ఆమెను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.

**మార్కుల మహారాణి మృదుల SSCలో సెన్సేషన్ సృష్టించిన**

## టాపర్586 మార్కులతో



**వేములవాడ,ఏప్రిల్,29:ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణంలోని హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 2026 ఎస్ఎస్సి ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించింది. ఈ సంవత్సరం పాఠశాల 100 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసి సరికొత్త రికార్డును నెలకొల్పింది. మొత్తం 67 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులయ్యారు.ఇందులో విశేషంగా 36 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. ప్రతి ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు 500 ప్లస్ మార్కులు సాధించడం ఈ విద్యాసంస్థ ప్రత్యేకతగా నిలిచింది.అలాగే శివాత్మిక, కోడూరి శివప్రియ తలా 556 మార్కులు, మల్యాల హర్షప్రియ, జంగితి సమీక్ష తలా 555 మార్కులు, మండోజు రిషిత 554, చందనం రాహుల్ 552, శ్రీరామోజు విశ్వతేజ 551 మార్కులు సాధించారు. నల్మాసు లక్ష్మి ప్రసన్న 548, బి. శ్రీలత 546, లక్కం ప్రవస్తి 545, గజవాడ రాధాకృష్ణ 542 మార్కులతో సహా మరికొందరు విద్యార్థులు కూడా అద్భుత ఫలితాలు సాధించారు.సన్నిధి వెంకటకృష్ణ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# ధాన్యం కొనుగోలు చేయడం లేదని రోడ్డెక్కిన అన్నదాతలు...

- ప్రభుత్వ తీరుపై అసహనం...
- ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జామ్....

**రామడుగు,ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి)**

ధాన్యం కొనుగోలు చేయడం లేదని రామడుగు మండలం గోపాలరావుపేట రైతన్నలు ప్రధాన రహదారిపై బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతన్నలు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో దాన్యం పోసి పది రోజులు గడుస్తున్న దాన్ని కొడుకులు ప్రారంభించడం లేదని ప్రభుత్వ తీరుపై ప్రశానం వ్యక్తం చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదని ముఖ్యమంత్రి గొప్పలు పలుకుతున్న ధాన్యం రాశులు కొనుగోలు ప్రారంభించక పోవడంపై జాప్యం ఎందుకని ప్రశ్నించారు.ఇప్పటికైనా ఇటువంటి నిబంధనలు లేకుండా కొనుగోలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో కొద్దిపాటి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఘటన స్థలానికి పోలీసులు వచ్చి నిరసన కారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# వరి ధాన్యం కొనుగోలులో గింజ కటింగ్ ఉండదు

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 29: (ప్రజా జ్యోతి)** మండలంలోని రేగడిమద్దికుంట గ్రామంలో బుధవారం సింగిల్ విండో, ఐకేపీ, హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు రైతులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలులో ఎక్కడా గింజ కటింగ్ ఉండదని స్పష్టం చేశారు. మొక్కజొన్న కొనుగోళ్లు మార్క్‌ఫెడ్ ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నామని చెప్పారు.మొక్కజొన్నకు క్వింటాకు రూ. 2,400 మద్దతు ధర నిర్ణయించామని, పెద్దపల్లి నియోజకవర్గంలో సుమారు 22 వేల ఎకరాల్లో సాగైన పంటకు అనుగుణంగా కొనుగోళ్లు చేపడతామని తెలిపారు. రైతులు దళారులను నమ్మవద్దని, ప్రభుత్వ కేంద్రాలకే పంట తీసుకురావాలని సూచించారు.గతంలో బస్తాకు 5-10 కిలోల వరకు వరి కటింగ్ జరిగేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని అన్నారు. తడిసిన, మొలకలు వచ్చిన ధాన్యానికీ రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడం వల్ల రైతులకు లాభం కలుగుతోందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.




## 10ల్లో బ్లూబెల్స్ విద్యార్థుల ప్రభంజనం

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి )** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఉన్న బ్లూబెల్స్ హై స్కూల్ విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి (SSC) ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించారు. వరుసగా పదవ సంవత్సరంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించి మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ విద్యాసంవత్సరంలో కె. యజ్ఞశ్రీ 583 మార్కులతో ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణమయ్యారు. టి. రిషిత్, పి. అక్షయ శ్రీ తలా 581 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. టి. నిహాల్ 580, యం. దీపిక 579, యం. వినయ శ్రీ 576 మార్కులు సాధించి మెరుగైన ప్రతిభ కనబరిచారు.ఇక బి. రిషి నందన్ (575), ఆర్. శ్రీ హర్ష (574), యస్. మారుతి (574), బి. సాయి సుహాన్ (573), యన్. మోక్షక్ (571), యం. యశ్వంత్ పటేల్ (571) కూడా ఉత్తమ ఫలితాలు సాధించారు.మొత్తం 54 మంది విద్యార్థుల్లో 48 మంది 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ఫలితాల విశ్లేషణలో 580 పైగా 4 మంది, 570 పైగా 12 మంది, 550 పైగా 22 మంది, 530 పైగా 34 మంది, 500 పైగా 48 మంది విద్యార్థులు నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ & కరస్పాండెంట్ శ్రీమతి జంగ సునీత మనోహర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. వారి విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## బీజేపీ నాయకుల ఆరోపణలు సత్యదూరం

**వేములవాడ,ఏప్రిల్,29:ప్రజాజ్యోతి:** నిన్న మంగళవారం రోజున బిజెపి నాయకులు తెలిసి తెలియక చేసిన ఆరోపణలు అసత్యాలు కాంగ్రెస్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల వద్ద డబ్బులు తీసుకున్నారని ఆరోపణ చేయడం సరైన నిరాధారమైన ఆరోపణ చేయడం పద్ధతి కాదు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ప్ పేద ప్రజల అభ్యున్నతి కొరకు నిలువ నీడలేని కిరాయి కున్నటువంటి పేద ప్రజలకు వార్డులలో నిజంగా పేదవారైనా అర్హులను గుర్తించి ఎన్నికల ముందు వార్డు వార్డుకు తిరిగిన రోజున వారు వినతి దృష్టిలో ఉంచుకొని లబ్ధిదారులను ప్రజలందరి ముందు ఎంపిక చేయడం జరిగింది మొదటి విడత మంజూరైన వారికి పాత్ర మంజూరు పత్రాలు ఇవ్వడమైనది రెండవ విడత ఇంకా మిగిలిన అర్హులైన వారికి తప్పకుండా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం జరుగుతుంది ఎవరైనా ఆరోపణ చేసే ముందు అన్ని చూసుకొని చేయాలని అన్నారు చైర్మన్ రాజు శేఖకొమురయ్య రమేష్ రాజశేఖర్ తోట రాజు కొక్కుల రాజు బాలకృష్ణ అన్నారం శ్రీనివాస్ రామతీర్థ హరీష్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనకరపు రాకేష్ ముప్పిడి శ్రీధర్ కట్కూరి శ్రీనివాస్ నాగుల విష్ణు ప్రసాద్ సిర్రం ప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వసంత్ వ్యాలీ ప్రభంజనం



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 29( ప్రజాజ్యోతి )** బుధవారం ప్రకటించిన ఎస్ ఎస్ సి ఫలితాల్లో నగరంలో ని హనుమాన్ నగర్ లో గల వసంత్ వ్యాలీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు, బి, రామ్ చరణ్ 578 మార్కు సాధించగా,వి, వర్షిత 574 మార్కులు సాధించారు, ఏం సౌమ్య 570 మార్కులు సాధించారు, టి రమ్యశ్రీ 570 మార్కులు రాగా, కే ,రిత్విక 570 మార్కులు సాధించి ప్రభంజనం సూచించారు,5 గురు విద్యార్థులకు 570 మార్కులు పైబడి రాగా, 550 మార్కులు ల పైబడి 15 మంది విద్యార్థులు సాధించారు, 70 మంది విద్యార్థులకు 500 మార్కులు సాధించి జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు,వంద శాతం విద్యార్థులు ఫలితాలు సాధించడంతో వసంత్ వ్యాలీ పాఠశాల చైర్మన్ ఏ, బుచ్చిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు,

## డబుల్ బెడ్ రూములు లబ్ధిదారుల ఆవేదన



**వేములవాడ,ఏప్రిల్,29:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని డబుల్ బెడ్ రూములు మంజూరైన లబ్ధిదారులు మహిళలు బుధవారం రోజున డబుల్ బెడ్ రూమ్ ల వద్ద అందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని నిన్న మంగళవారం రోజున బిజెపి నాయకులు ఆరోపణలుచేసినట్లు కాంగ్రెస్ నాయ కులు డబ్బులు తీసుకొని డబుల్ బెడ్ రూములు మంజూరు చేశార ని ఆరోపణ చేసిన క్రమంలో లబ్ధి దారులు మేము ఎవరికీ ఒక రూ పాయి కూడా డబ్బులు ఇవ్వలేద ని ఇలా మాట్లాడడం అన్యాయ మని మాకు వచ్చిన ఇండ్లను రా కుండా చేయడం కొరకేనని గతం లోఉన్న ప్రభుత్వం లుఎన్ని సార్లు వినతి పత్రం లు ఇచ్చిన పట్టించు కొన్న వారు లేరని మేము 30 సం వత్సరాల నుండివేములవాడ ప ట్టణంలో కిరాయికుంటున్నామని మమ్మల్ని పట్టించుకోని ఇండ్లు ఇచ్చిన నాయకుడు లేదని ఆది శినన్న ఎన్నికల సమయంలో మా వార్డులలో ప్రచారం సమయంలో మేము అడిగినం అన్నా మమ్ము లను ఎవరు పట్టించుకోవడం లేదు 30 సంవత్సరాలుగా కిరా యి కుంటున్నాము మాకు డబు ల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వండి మే ము నిన్ను గెలిపిస్తామని ఆరోజు అన్నమాట ప్రకారం మేము అన్న ని గెలిపించుకున్నాము శీనన్నమాట ఇచ్చిన ప్రకారం నిజంగా కిరాయికి ఉన్న పేదవారిని గుర్తించి మాకు ఇల్లు మంజూరు చేశారు మేము అతనికి కృతజ్ఞతలు తెలి యజేస్తున్నాము అనవసరముగా నిందలు వేయడం తగదని అన్నా రు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**జై శ్రీరామ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 5 వేలు అందజేత...**



**.కొనరావుపేట, ఏప్రిల్.29(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని నరహరి, ఇటీవలే ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాగా మృతుని కుటుంబానికి జైశ్రీరామ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ. కష్టకాలంలో ఒకరికొకరు తోడుగా నిలవడం మన సమాజ బాధ్యత అని తెలిపారు. బాధిత కుటుంబానికి ఈ సహాయం కొంతైనా ఉపశమనాన్ని కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## అంగన్వాడి సెంటర్లో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)**తంగళ్ళపల్లి మండలం తాడూరు లోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం బాల బాలికలకు సైబర్ క్రైమ్,ఆన్లైన్ గేమ్స్,ఆన్లైన్ లింక్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య మాట్లాడుతూ పిల్లలు,యువత సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ గేమ్స్,అనుమానాస్పద లింక్స్ వలన మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. పిల్లలు మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని,తెలియని లింక్‌స్‌ను క్లిక్ చేయకూడదని,వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని ఆమె వివరించారు. అంగన్వాడి టీచర్స్ కే పద్మ, పి సరళ,ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య,ఐసిపిఎస్ కోఆర్డినేటర్ స్రవంతి,ఏఎస్ఐ జానీ,హెడ్ కానిస్టేబుల్ పద్మ,మల్లయ్య,ప్రవళిక, గ్రామ సర్పంచ్ రెడ్డిమల్ల సదానందం,ఉప సర్పంచ్ కోస్ని శ్రీధర్, సిఎ రాణి,భరోసా సెంటర్ టీమ్ పవనిత,మల్లీశ్వరి,స్వభావతి,కిశోర బాలురు,బాలికలు,గర్భిణీ,బాలింతలు పాల్గొన్నారు.



## మాట నిలబెట్టుకున్న బస్వాపూర్ సర్పంచ్

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)**తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామ సర్పంచ్ మరియు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పూర్మాని రాజశేఖర్ రెడ్డి సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాడు. గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే ప్రతి ఆడబిడ్డ పెళ్లికి 5016 రూపాయలు అందజేస్తానని హామీ ఇచ్చి ఆ మాట ప్రకారం ఈరోజు జరిగిన బాలసాని నారాయణ కూతురు బాలసాని ఏస్మా వివాహానికి 5016 రూపాయలు,గొడిసెల స్వామి కూతురు గొడిసెల శరణ్య వివాహానికి 5016 రూపాయల నగదును సర్పంచ్ శేఖర్ అందజేసి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డ పెళ్లికి తన వంతు సహకారం అందిస్తున్న సర్పంచ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయి మణికంఠ స్కూల్ పదిలో ప్రభంజనం

**డి.అనుప్రియ 580 మార్కులు ప్రథమ స్థానం.**



**ధర్మారం,ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి న్యూస్):**మండలంలోని సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్ పదవ తరగతి ఫలితాలలో ఈసారి అద్భుత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించింది.పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి సంస్థకు మంచి పేరు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా డి.అనుప్రియ 580 మార్కులతో పాఠశాలలోనే అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానం దక్కించుకుంది. ఆమె తరువాత ఏ. హర్షిత 575 మార్కులు,ఏ. వర్షిత్ 571 మార్కులు సాధించి మెరుగైన ప్రతిభ కనబరిచారు.అలాగే టి. హారిక,బి.శివమణి ఇద్దరూ 561 మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు.పదవ తరగతి ఫలితాలలో పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం కారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఈ స్థాయిలో ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు.ఈ విజయోత్సవ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఎస్ ఎస్ సి ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థుల విజయదుందుభి



**కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 29( ప్రజా-జ్యోతి )**
తెలంగాణ రాష్ట్ర పదవ తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు మరోసారి అద్భుత ప్రతిభ కనబరిచి విజయదుందుభి మోగించారు. ఈ సందర్భంగా వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా విద్యార్థులు సంచలనాత్మక ఫలితాలు సాధించడం సంస్థ విద్యా విధానానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని, తరగతి గదిలో బోధించిన అంశాలను సమగ్రంగా అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.ఈ ఫలితాల్లో ఆర్. సాత్విక్ 589 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, ఓ. ఆద్య, టి. రాజు, బి. అక్షిత్ రెడ్డి తలా 588 మార్కులు సాధించారు. మొత్తం 1274 మంది విద్యార్థుల్లో 1026 మంది 500 పైగా మార్కులు సాధించడం విశేషం. 48 మంది విద్యార్థులు 580 పైగా, 334 మంది 560 పైగా మార్కులు సాధించారు.విద్యార్థుల విజయానికి అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయులకు డాక్టర్ నరేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తమ పిల్లలకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఆర్ హై స్కూల్ టాపర్‌గా బుర్ర శివకారుణ్య



**తిమ్మాపూర్ , ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి )**పదో తరగతి ఫలితాల్లో తిమ్మాపూర్ మండలం పర్లపెల్లి గ్రామానికి చెందిన బుర్ర శివకారుణ్య ప్రతిభ కనబరిచి ఎస్ఎస్ఆర్ హై స్కూల్ టాపర్‌గా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు శివ కారుణ్య ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల కరెస్పాండంట్ భర్మయ్య విద్యార్థి విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కూడా అభినందనలు తెలిపారు.

## బ్రిలియంట్ మోడల్ స్కూల్‌లో పదిలో అద్భుత ఫలితాలు




**ధర్మారం,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి న్యూస్):-** మండలంలోని బ్రిలియంట్ మోడల్ స్కూల్ పదవ తరగతి (2026) ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి శాతం వంద ఫలితాన్ని సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చాటుకుని సంస్థకు గౌరవం తెచ్చారు.ఈ ఫలితాల్లో కె. అశ్విత 600లకు 576 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానం సాధించింది. నిత్యశ్రీ 574 మార్కులు,వి. అవనిక 570 మార్కులు,బి. విష్ణుతేజ 568 మార్కులు,జి. చేతిరాణి 566 మార్కులు,చి. సంజనా 564 మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు.మొత్తం 77 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాన్ని సాధించడం విశేషం.వీరిలో 18 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు, 48 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారు.ఈ విజయానికి పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం కారణమని యాజమాన్యం తెలిపింది. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## మధురానగర్ లో పేకాట రాయుళ్ల పట్టివేత

**గంగాధర ఏప్రిల్ 29: (ప్రజా జ్యోతి)** మండలంలోని మధురనగర్ గ్రామంలో ఓ ఇంటిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు బుధవారం ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారం మేరకు ఎస్ఐ వంశీకృష్ణ తన సిబ్బందితో కలిసి ఇంట్లో రైడ్ చేసినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకొన్న వ్యక్తులను విచారించగా మంగపేట గ్రామానికి చెందిన 1.మల్యాల కొమురయ్య s/o రాజయ్య, 2.మహమ్మద్ జాకీర్ హుస్సేన్ తండ్రి హనీమ్ బాన్సారి, 3. బైరీ కార్తీక్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి, 4.మల్యాల నర్సయ్య తండ్రి మొండయ్య మరియు మధురానగర్ కి చెందిన 5.కుంచాల ఏడుకొండలు తండ్రి యానాది, 6.ముద్రకోల తిరుపతి తండ్రి వెంకటి అని తెలిపారు. పేకాట రాయుళ్ల నుండి పేకాట ముక్కలు & 15,590 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఘన విజయం

**12 ప్రభుత్వ పాఠశాలలకు 100% ఉత్తీర్ణత**



**ముస్తాబాద్, ఏప్రిల్ 29**ముస్తాబాద్ మండలంలో బుధవారం రోజు ప్రకటించిన పదవ తరగతి (ఎస్ ఎస్ సి ) ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు విశేష విజయాన్ని నమోదు చేశాయి. మొత్తం 13 ప్రభుత్వ పాఠశాలల్లో 12 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయని మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి తెలిపారు.ఈ ఫలితాల్లో జడ్పిహెచ్ఎస్ నామాపూర్‌కు చెందిన బుస ప్రణవి 576 మార్కులతో ప్రథమ స్థానం సాధించి ప్రతిభ చాటగా, 572 మార్కులతో సాయిత్రిలోక్ ద్వితీయ స్థానం పొందారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ పక్షాన అభినందించారు. మండలంలోని అన్ని పాఠశాలలు ఇలాగే మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలి

**సి పి ఐ సీనియర్ నాయకులు చాడ వెంకటరెడ్డి**




**కరీంనగర్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి )**
రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి మిల్లర్లకు అప్పగించాలని సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం నాగెల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించినట్లు జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వరి కోతల సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు తీవ్రమైనవని పేర్కొన్నారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, రైతులే ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించి అప్పగించాల్సిన పరిస్థితి వల్ల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మిల్లర్లు హమాలీల కొరత పేరుతో ధాన్యం అన్‌లోడ్ చేయకుండా రైతులను వేధిస్తున్నారని విమర్శించారు.ఆన్‌లైన్ విధానంతో మిల్లులను కేటాయించడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయని, పౌర సరఫరాల శాఖ లేదా సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపిస్తే రైతులకు మేలు జరుగుతుందని సూచించారు. ప్రస్తుత విధానం రైతులకు ప్రయోజనం కలిగించడంలేదని, వారి పరిస్థితి మరింత దిగజారుతోందని అన్నారు.అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోయి నష్టాలు వాటిల్లే ప్రమాదం ఉందని, వెంటనే ప్రభుత్వం స్పందించి రైతుల పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో రైతుల తరపున ధర్నాలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, నాగెల్లి లక్ష్మారెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, బోయిని తిరుపతి, న్యాలపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ వెంకటేశ్వర్లుకు డీఎస్పీగా పదోన్నతి



**వేములవాడ,ఏప్రిల్,29:ప్రజాజ్యోతి.** తమదైన శైలిలో సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందిన సీఐ వెంకటేశ్వర్లు పదోన్నతి పొందారు. డీఎస్పీ (DSP) గా ప్రమోషన్ పొందుతూ ఉత్తర్వులు అందుకున్నారు. గత కొంతకాలంగా చందుర్తి, రుద్రంగి, మరియు కోనరావుపేట మండలాల సీఐగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. కేవలం విధి నిర్వహణలోనే కాకుండా, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో ఆయన ఈ ప్రాంత ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన పదోన్నతి పట్ల ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించి న వెంకటేశ్వర్లు కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.




## జెడ్పీహెచ్ఎస్‌లో శతశాతం ఫలితాలు

**ముస్తాబాద్, ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో బుధవారం రోజున ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో జెడ్పీహెచ్ఎస్ బదనకల్ పాఠశాల విశేష ప్రతిభ కనబరిచింది. మొత్తం 33 మంది విద్యార్థులకు గాను 33 మంది ఉత్తీర్ణులై శతశాతం ఫలితాలు సాధించడం గర్వకారణం. ఈ విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్ , చారి , పీటీ పరశురాం , సత్యనారాయణ తదితర ఉపాధ్యాయులను గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ శాలువాలతో సత్కరించి అభినందించారు. మొత్తం విద్యార్థుల్లో 13 మంది 500కు పైగా మార్కులు సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. విద్యార్థుల విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, గ్రామ పాలకవర్గ సభ్యులకు సర్పంచ్ చిగురు నరేష్ గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఎస్ ఎస్ సి టాపర్స్‌లో పొన్నం కీర్తన 549 మార్కులు, ఎస్‌కే ఆయేషా 544 మార్కులు, చింతకుల హర్షవర్ధని 544 మార్కులు, కుకట్ల శ్రీజ 527 మార్కులు, లిఖిత 517 మార్కులు. ఈ ఘన విజయం గ్రామానికి మరింత గౌరవాన్ని తీసుకొచ్చిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**గంగాధర ఏప్రిల్ 29:(ప్రజా జ్యోతి)** మండలంలోని రంగారావుపల్లి గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ దాసరి శంకరయ్య మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. శంకరయ్య మాట్లాడుతూ...కొన్ని రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఎండ వేడిమి నుంచి తట్టుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు ఆయన సూచించారు. ధ్యావ బహదూర్ రెడ్డి, కార్యదర్శి గోడిశాల మౌనిక, వార్డ్ సభ్యులు, పాల్గొన్నారు.

